# క్షయ భారంతో భారతం విలవిల...!

## (24 మార్చి 'ప్రపంచ క్షయ నిర్మూలన దినం' సందర్భంగా)

24 మార్చి 1882న 'డా: రాబర్ట్ కోచ్' అనే శాస్త్రజ్ఞుడు క్షయవ్యాధికి (ట్యుబర్క్యులోసిస్, టిబి)కి 'మైకోబాక్టీరియమ్ ట్యుబర్క్యులోసిస్', 'మై. బాసిల్లస్' బ్యాక్టీరియా కారణమని తొలిసారి ప్రపంచ మానవాళికి ప్రకటించడం జరిగింది. ఈ విప్లవాత్మక ఆవిష్కరణ ఫలితంగా 'ట్యుబర్క్యులోసిస్ లేదా టిబి'ని శ్వాసకోశ (ఊపిరితిత్తుల) వ్యాధిగా గుర్తించడంతో పాటు చికిత్సలో కూడా ముందడుగు వేయుటలో సఫలత సాధించారు. ప్రపంచవ్యాప్తంగా రోజుకు 4000 మంది టిబి వ్యాధితో మరణించడం, 28,000 మంది దిగువ, అల్పాదాయ వర్గాల రోగులు క్షయరోగం సోకి బాధ పడుతుండడం జరుగుతోంది. 2000ల సంవత్సరం తరువాత ప్రతి ఏటా దాదాపు 63 మిలియన్ల టిబి రోగుల ప్రాణాల్ని కాపాడటం జరుగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిన 11 ప్రపంచ ప్రజారోగ్య సమస్యలలో ఏయిడ్స్, మలేరియా, హెపటైటిస్ లాంటి అంటువ్యాధుల జాబితాలో క్షయవ్యాధి ఒకటిగా చేర్చడం జరిగింది. వ్యాధిగ్రస్తులు దగ్గినపుడు, తుమ్మినపుడు వెలువడే సూక్ష్మ బింధువులు ఇతరులు పీల్చినపుడు టిబి అంటువ్యాధి ఇతరులకు సంక్రమిస్తుందని తెలుసుకోవాలి.

**ప్రపంచవ్యాప్త భయంకర వ్యాధిగా టిబి:**

ప్రపంచ మానవాళిని శతాబ్దాలుగా పట్టి పీడిస్తున్న ఇలాంటి భయంకర క్షయ అంటువ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించే దిశలో ఐరాస చేపట్టిన 'ప్రపంచ క్షయ నిర్మూలన దినాన్ని' ప్రతి ఏటా 24 మార్చి రోజున 1982 నుంచి నిర్వహించుట జరుగుతోంది. ప్రపంచ క్షయ నిర్మూలన దినం-2024 ప్రకారం 'అవును, మనం టిబిని అంతం చేయవచ్చు (ఎస్ వి కెన్ ఎండ్ టిబి)' అనబడే నినాదం తీసుకోబడింది. ఐరాస అంచనాల ప్రకారం 2023 నాటికి 3.5 మిలియన్ల పిల్లలు, 1.5 మిలియన్ల పెద్దలను టిబి వ్యాధి నుంచి విముక్తం చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. క్షయ వ్యాధి నిర్మూలన, చికిత్స, వ్యాధి కట్టడిలో జవాబుదారీతనం, టిబి నిర్మూలనకు/పరిశోధనలకు అవసర నిధుల సమీకరణ, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షను తొలగించడం, టిబి రోగుల్లో ఆత్మవిశ్వాసం నింపడం లాంటి చర్యలు చేపట్టడం జరుగుతున్నది. భయానక క్షయ వ్యాధి ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య, సాంఘీక, ఆర్థిక దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని గమనించాలి.

**భారతంలో భారీ కేసులు, అత్యధిక మరణాలు:**

ప్రపంచంలోనే అతి పెద్ద ఆరోగ్య సమస్యగా నిలిచిన టిబితో భారత్‌లో ప్రతి ఏటా 2.20 లక్షల మరణాలు క్షయ వ్యాధి వల్ల సంభవిస్తున్నాయి. ప్రపంచ టిబి మరణాల్లో ఇండియా 3వ స్థానంలో ఉంది. అత్యధిక టిబి మరణాలు రికార్డు అవుతున్న 8 దేశాల (ఇండియా, ఇండోనేషియా, చైనా, ఫిలిప్పీన్స్, పాకిస్థాన్, నైజీరియా, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా) జాబితాలో ఇండియా ప్రథమ స్థానంలో ఉంది. 2016లో 2.79 మిలియన్ల కొత్త టిబి కేసులు, 4.35 లక్షల టిబి మరణాలు, 1.47 లక్షల ఔషధ-నిరోధకత కేసులు, 46 శాతం చికిత్సతో నయం అయిన వారు ఉన్నారని తేలింది. ఇండియాలో 2006-14 మధ్య క్షయ వల్ల ఒక బిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం వాటిల్లిందని అంచనా. ఇండియాలో 2025 వరకు క్షయ నిర్మూలన చేయాలనే ఆశయంతో 'జాతీయ టిబి నిర్మూలన కార్యక్రమం' తీసుకోవడం, పలు రకాల చర్యలు చేపట్టడం జరుగుతోంది. వ్యాధిగ్రస్తుల్ని గుర్తించడం, చికిత్సలు అందించడం, వ్యాధి నిర్మూలనకు 'నిక్షయ్ పోషన్ యోజన' ద్వారా పోషకాహారాన్ని అందించడం లాంటి చర్యలు తీసుకుంటున్నారు. టిబిలో ఆక్టివ్ ( వ్యాధి లక్షణాలు కలిగిన వారు), ఇనాక్టివ్ (రోగం ఉన్నా తెలియని వారు) రకాలు ఉన్నాయి.

**టిబి లక్షణాలు, చికిత్స పద్ధతులు:**

ఊపిరితిత్తులకు సంబంధించిన అంటువ్యాధిగా క్షయరోగాన్ని గుర్తించినప్పటికీ, దీనితో కిడ్నీ, ఎముకలు, కీళు ్ళ, లింఫ్ నోడ్స్ లాంటి ఇతర అవయవాలు కూడా ప్రభావితం అవుతాయి. క్షయవ్యాధి లక్షణాల్లో దీర్ఘకాలపు దగ్గు, ఆకు పచ్చ/పసుపు/రక్తపు కఫం రావడం, బరువు తగ్గడం, జ్వరం, చేమట, ఛాతి నొప్పి, ఆకలి మందగించడం, కండరాల నొప్పి, శ్వాస ఇబ్బంది లాంటివి కనిపిస్తాయి. ఆంటీబయాటిక్స్‌తో నయం చేయగల టిబితో పాటు ఔషధ-నిరోధక స్థితి కూడా కనిపిస్తున్నది. 2017-25 మధ్య క్షయవ్యాధిని భారత్ నుంచి తరమటానికి 'నేషనల్ స్ట్రాటజిక్ ప్లాన్'తో పాటు 'నేషనల్ టిబి నిర్మూలన కార్యక్రమం' కూడా తీసుకున్నారు. వ్యాధిగ్రస్తులకు పోషకాహారం, ఆరోగ్య సంస్థలకు చేయూత, ప్రైవేట్ చికిత్సకు సహాయం, గిరిజన టిబి రోగులకు ఉచిత రవాణా వసతి లాంటి టిబి నిర్మూలన చర్యలు ప్రభుత్వాలు తీసుకుంటున్నాయి. పిల్లల్లో టిబిని గుర్తించడం, కొన్ని సందర్భాలలో వ్యాధి లక్షణాలు కనిపించక పోవడం అతి పెద్ద సమస్యలుగా అడ్డు నిలుస్తున్నాయి. పిల్లలకు 'బిసిజి' టీకాలు ఇప్పించడం ఎన్నటికీ మరువరాదు. వ్యాధిగ్రస్తులు మందుల్ని విధిగా వేసుకోవడం, డాక్టర్‌ను సంప్రదించడం, దగ్గినపుడు/తుమ్మినపుడు తుండు గుడ్డతో కప్పుకోవడం, తరుచుగా చేతులు శుభ్రపరుచుకోవడం, ఇతరులకు దూరంగా ఉండడం, గదిలో గాలి ప్రవహించేలా/వెలుతురు నిండుగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం, ప్రజారవాణ వినియోగానికి దూరంగా ఉండడం లాంటి జాగ్గత్తలు తీసుకుంటూ, వ్యాధి వ్యాప్తిని కట్టడి చేయడం మనందరి బాధ్యతగా గుర్తించాలి.

ఈ క్రమంలో 2024 నినాదాన్ని నిజం చేస్తూ క్షయవ్యాధి రహిత భారతాన్ని నిర్మించడంలో మన వంతు కర్తవ్యాన్ని నిర్వహిద్దాం, ఆరోగ్య భారతాన్ని ఆకాంక్షిద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# నూతన మెలుకువలతో వ్యాపార రంగంలో ఆర్థిక అభివృద్ధి చేకూరుతుంది -అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్

మెదక్, మార్చి 23:(నేటినిజం ప్రతినిధి):చిన్న తరహా మరియు మధ్య తరహా వ్యాపార పరిశ్రమల దారులకు ఆరు రోజులపాటు శిక్షణ కార్యక్రమంశనివారం మెదక్ చర్చి కాంపౌండ్ ఆవరణలో తెలంగాణ వాణిజ్య మరియు పరిశ్రమల సమాఖ్య వారిచే భారత ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమ మంత్రిత్వ శాఖ ద్వారా ఎగుమతులు మరియు దిగుమతుల నిర్వహణ అనే అంశంపై చిన్న తరహా మరియు మధ్య తరహా వ్యాపార పరిశ్రమల దారులకు ఆరు రోజులపాటు శిక్షణ కార్యక్రమం మెదక్ పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ ఎగుమతులు ప్రోత్సహించే విధంగా చిన్న వ్యాపారులకు ఎగుమతి దిగుమతుల కు సంబంధించి వివిధ ప్రక్రియలు, లైసెన్సింగ్ విధానం, భారత ప్రభుత్వ విధానాలు, ఆర్థిక సహాయాలు, డి జి ఎఫ్ టి మరియు ఎఫ్ ఈ ఎం ఏ పాత్ర, తెలంగాణ ప్రభుత్వ మద్దతు విధానాలు గురించిన విషయాల పై అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. స్థానిక పరిశ్రమల విభాగం జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి మరియు యువ వ్యవహారాల సమన్వయకర్త పాల్గొని ఇది చాలా ఉపయోగకరమైన కార్యక్రమమని దీన్ని అందరూ తమ ఎదుగుదలకుఉపయోగించుకోవాలని బోధించారు. ఎగుమతి దిగుమతుల నిర్వహణలో అనుభవజ్ఞులైన శిక్షకులు వివిధ వృత్తులకు సంబంధించిన దాదాపు వందమంది కి గల సందేహాలను నివృత్తి చేశారు. మెదక్ .సమాఖ్య అధ్యక్షులు మీలా జయదేవ్, రమేష్ లు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోయువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, మత్స్య శాఖ అధికారి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

# బైక్ ను ఢీకొన్న బస్సు.. ఇద్దరు మృతి

అమరావతి, మార్చి 23: బుక్కరాయసముద్రం మండలం రోట రీపురం వద్ద అనంతపురం- తాడిపత్రి హైవేపై ఎస్ఆర్ఐటి కళాశాల వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ ను బస్సు ఢీకొనడంతో బైక్ పై ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు.

బైక్ పై వెళ్తున్న వ్యక్తులను పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సు అతివేగంతో ఢీకొన్నట్లు స్థానిక ప్రజలు పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి గల కారణం డ్రైవర్ బస్సును అతివేగంగా నడపడంతోనే ఇద్దరి నిండు ప్రాణాలను బలిగొన్నట్లు స్థానిక ప్రజలు వాపోయారు.

# మాస్కో ఉగ్రదాడి ఘటనలో అంతకంతకూ పెరుగుతోన్న మృతుల సంఖ్య

మాస్కో మార్చ్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );రష్యా రాజధాని మాస్కోలో జరిగిన భారీ ఉగ్రదాడి ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా 115కు పెరిగినట్లు క్రెమ్లిన్ అధికారులు తాజాగా ప్రకటించారు. సుమారు 140 మందికిపైగా గాయపడినట్లు తెలిపారు. మరోవైపు ఈ ఘనటలో ఇప్పటి వరకూ 11 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. అరెస్టైనవారిలో నలుగురు ఉగ్రవాదులు ఉన్నట్లు సమాచారం.శుక్రవారం రాత్రి ప్రముఖ రష్యన్ రాక్ బ్యాండ్ ఫిక్‌నిక్ సంగీత కార్యక్రమం జరుగుతున్న క్రాకస్ సిటీ కన్సర్ట్ హాల్‌లోకి ప్రవేశించిన దుండగులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనకు తామే బాధ్యులమని ఐఎస్ఐఎస్ ప్రకటించింది. తొలుత కన్సర్ట్ హాల్‌లోకి ప్రవేశించిన దుండగులు అక్కడున్నవారిపై కాల్పులు జరిపి బీభత్సం సృష్టించారు. మ్యూజిక్ షో ముగియడంతో బయటకు వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా కాల్పులు జరిపారు. అయితే ఏం జరుగుతుందో తెలియక అక్కన్నవారు సీట్ల మధ్య దాక్కున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. హాలులో చిక్కుకున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

**నెలక్రితమే హెచ్చరించామన్న అమెరికా..**

ఈ ఉగ్రదాడి ఘటనపై అగ్రరాజ్యం అమెరికా స్పందించింది. ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని నెల రోజుల క్రితమే రష్యాను హెచ్చరించినట్లు తెలిపింది. మాస్కోలో ఉగ్ర ఘటనపై వైట్‌హౌస్ జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి అడ్రియెన్నీ వాట్సన్ మాట్లాడుతూ.. మాస్కోలో ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని నెల రోజుల క్రితమే అమెరికా ప్రభుత్వానికి నిఘా వర్గాల నుంచి సమాచారం అందినట్లు చెప్పారు. కాన్సర్ట్‌లు, ప్రజలు ఎక్కువగా గుడిగూడే ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరించినట్లు పేర్కొన్నారు. ఈ సమాచారాన్ని వాషింగ్టన్ వెంటనే రష్యా అధికారులకు అందించినట్లు తెలిపారు. ఏదైనా నిఘా సమాచారం అందిన వెంటనే అమెరికా ఆయా దేశాలను అలర్ట్ చేస్తుందని ఈ సందర్భంగా వాట్సన్ పేర్కొన్నారు.

**ఉక్రేనియన్ల పాత్రను దాస్తున్న అమెరికా.. ఆరోపించిన రష్యా**

ఉగ్రదాడిలో ఉక్రెనియన్ల పాత్ర ఉన్నట్లు రష్యా అనుమానం వ్యక్తంచేస్తోంది. దాడికి సంబంధించి ముందే హెచ్చరించామని చెప్పిన అమెరికా.. అందులో ఉక్రేనియన్ల పాత్రకు సంబంధించిన విషయాన్ని దాచిపెడుతున్నదని ఆరోపించింది.

# ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 'మేమంతా సిద్ధం' సభలు

-3,4 తేదీలలో నిర్వహించేందుకు సన్నాహాలు
-సిద్ధం సభ పోస్టర్ ఆవిష్కరించిన పెద్దిరెడ్డి
-రాష్ట్రంలో 21 ప్రాంతాలలో సిద్ధం సభలు
-త్వరలోనే షెడ్యూల్ విడుదల
-వెల్లడించిన మంత్రి పెద్దిరెడ్డి

అమరావతి, మార్చి 23: ఏప్రిల్ 3,4 తేదీలలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో సిఎం జగన్ పాల్గొనే మేమంతా సిద్ధం సభలు జరుగుతాయని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తెలిపారు. చిత్తూరు లేదా పూతలపట్టు లో ఒక సభ,



నాయుడుపేట లేదా శ్రీకాళహస్తి లో సభలు నిర్వహిస్తామని చెప్పారు. తిరుపతి నేడు జరిగిన "మేమంతా సిద్ధం" సమన్వయ సమావేశం లో ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గం సమన్వయకర్తలకు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అభ్యర్థులతో కలిసి సిద్ధం సభ పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో మొత్తం 21 సభలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 27 ప్రొద్దుటూరు, 28 నంద్యాల, 29 ఎమ్మిగనూరు లో సమావేశం నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో సిద్ధం సభలు నిర్వహించిన నాలుగు ప్రాంతాలు మినహాయించి మిగిలిన 21 జిల్లాలో సభలు జరుగుతాయన్నారు.

# నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి:

## బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



హన్మకొండ, మార్చి 23:(నేటినిజం ప్రతినిధి)నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పోతననగర్ లో నిర్మించిన ల్యాండ్రో మార్ట్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్ కు స్మార్ట్ సిటీ ప్రతినిధులు మార్ట్ లో ఉన్న మిషన్ ల పనితీరు ప్రక్రియతో పాటు యంత్రాల కమిషనింగ్ ను తెలియజేశారు, అనంతరం నిర్వహణ విధానాన్ని గురించి అడిగి తెలుసుకొన్న కమిషనర్ మాట్లాడుతూ ల్యాండ్రో మార్ట్ ను బి సి వెల్ఫేర్ వారికి నిర్వహణ కోసం అప్పగించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం భద్రకాళి బండ్ పై క్షేత్ర స్థాయి లో పర్యటించి, గతంలో వరదలు వచ్చిన క్రమంలో కట్ట తెగిన ప్రాంతాన్ని పరిశీలించి ఇక్కడ వాల్స్ నిర్మించే అవకాశాన్ని పరిశీలించాలని, బండ్ పై సుందరికరణ, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు,అక్కడి నుండి ఆరేపల్లి సమీపం లో గల గ్రాండ్ ఎంట్రన్స్ నిర్మాణ, రోడ్ విస్తరణ పనులు జరిగిన తరుణం లో పనులు జరిగిన ఏరియా లో కొలతలను పరిశీలించారు, ఇక్కడే స్ట్రాం వాటర్ డ్రైన్ పైపులు ఏర్పాటు చేసిన దృష్ట్యా అట్టి ప్రాంతాన్ని పరిశీలించారు. నిర్మితమైన రోడ్ కోర్ తీసి పరిశీలించి సమగ్ర సమాచారం తనకు అందజేయాలని ఇట్టి పనులను జూన్ లోగా పూర్తి చేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఎస్సీ ప్రవీణ్ చంద్ర, ఈ ఈ సంజయ్ కుమార్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి డీఈలు రవికుమార్, రవి కిరణ్, ఏఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి-జిల్లా పరిశ్రమల మేనేజర్ కృష్ణ మూర్తి

మెదక్, మార్చి 23:(నేటినిజం ప్రతినిధి):స్థానిక కావేరి ఐరన్ స్టీల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ శంకరం పేట్( ఖీ) వారి అధ్వర్యంలో లో శనివారం ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిశ్రమల మేనేజర్ కృష్ణ మూర్తి ముఖ్య అతిథిగా హాజయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు వజ్రయుధం అని ,ఓటు హక్కు ప్రతి ఒక పౌరుడు వినియోగించుకోవాలన్నారు.ఓటు హక్కు అందరికీ సమానం అని అన్నారు. ఓటు వేయడం వల్ల మాత్రమే దేశం లో మార్పు సాధ్యం అన్నారు . ఉద్యోగుల తో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో పరిశ్రమ యాజమాన్యం,పరిశ్రమ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు "జయ జయోస్తు".. గ్రంథాన్ని ఆవిష్కరించిన వేమిరెడ్డి



అమరావతి, మార్చి 23:అపురూప భక్తి సేవకు మరొకసారి నెల్లూరులో తెరలేచినట్టైంది. రెండు రాష్ట్రాల్లో మూడు మాసాలుగా వందలకొలది అనేక ఆలయాల అర్చక , పండిత వర్గాల్ని, పారాయణ పరాయణుల్ని , భక్త పాఠకుల్ని విశేషణగా ఆకర్షిస్తూ.. ఆకట్టుకుంటోన్న 'జయ జయోస్తు' అద్భుత గ్రంధాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త, రాజ్యసభ మాజీ సభ్యుడు, నెల్లూరు తెలుగుదేశం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి, కోవూరు తెలుగుదేశం శాసన సభ అభ్యర్థి , టి.టి.డి. సలహామండలి చైర్ పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ఆవిష్కరించారు.

ప్రముఖ రచయిత , శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారు పురాణపండ శ్రీనివాస్ అపురూప రచనా సంకలన గ్రంథం ' జయజయోస్తు ' మంత్ర వైభవ మహాగ్రంథాన్ని వేమిరెడ్డి దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ .. పరమాత్మ స్వరూపాన్ని నిరూపించే మంత్రవిద్యల గొప్ప సత్యాలతో రూపొందించిన ఈ ' జయ జయోస్తు ' గ్రంథం సర్వకాల సర్వావస్థలలో పారాయణం చేసుకునేలా.. సౌందర్యమయ వ్యాఖ్యానాలతో అందించిన పురాణపండ శ్రీనివాస్ మంత్ర నిష్ఠను , రచనా వైభవాన్ని అభినందించారు.

శంఖాలు, దుందుభులూ, మేఘగర్జనల్లాంటి జయ జయ ధ్వనుల మంత్రాలన్నీ ఈ ' జయ జయోస్తు ' లో ఉండటం ? ఈ సమయంలో ఈ దివ్య కార్యాన్ని ఆవిష్కరించడం చంద్రబాబు విజయానికి ' జయ జయోస్తులా పలుకుతున్నట్లుందని ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. తెలుగునాట కొన్ని సంవత్సరాలుగా ఒక పుస్తకం వెనుక మరొక పుస్తకం చొప్పున సాహిత్య , ఆధ్యాత్మిక గ్రంథాలను వ్యాపార తాకిడులు లేకుండా .. పూర్తిగా నిస్వార్థంగా అద్భుత రీతిలో అందించడంలో పురాణపండ శ్రీనివాస్ అగ్రశ్రేణిలో ఉండటం వల్లనే ? రెండు రాష్ట్రాల్లో పురాణపండ శ్రీనివాస్ ధార్మిక గ్రంథాలకు ఊహాతీతమైన స్పందన సంవత్సరాలుగా లభిస్తూనే ఉందనే విషయం మన కన్నులముందే స్ఫుటంగా కనిపిస్తున్న సత్యం.

# ఎలుగుబంటి దాడిలో ఇద్దరు మృతి

అమరావతి, మార్చి 23: ఉద్దానంలో ఎలుగుబంట్ల అలజడి సృష్టిస్తున్నాయి. ఎలుగుబంట్ల దాడితో ఉద్దానం జీడి రైతుల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. శనివారం మండలంలోని చీపురుపల్లి పంచాయతీ అనకాపల్లిలో పిల్లల ఎలుగుబంటి బీభత్సం సృష్టించింది. జీడి తోటల్లో పనులు చేసుకుంటున్న వారిపై దాడి చేయడంతో ఇద్దరు మృతి చెందారు.వారిలో అప్పికొండ కూర్మరావు (47), చీడిపల్లి లోకనాథం (48) లకు బుగ్గలు, కాలు, వీపుపై తీవ్ర గాయాలు చేసి మాంసం ముక్కలు బయటకు వచ్చేలా తీవ్ర గాయాలు చేసింది. గాయాలతో తీవ్ర రక్తస్రావం జరిగి సంఘటన స్థలంలోనే ప్రాణాలు విడిచారు. మృతుడు లోకనాథం భార్య సావిత్రి పై దాడి చేసింది. ఆమె కు తీవ్ర గాయాలు కావడంతో కొన ఊపిరితో కొట్టిమిటాడుతుంది. జీడి తోటల ప్రాంతంలో హాహాకారాలు మిన్నంటాయి. పరిసర గ్రామాలకు ఈ విషయం దావానలా వ్యాపించ డంతో తోటలు వద్దకు భారీగా జనా లు చేరుకున్నారు. జనాలు అలజడితో ఎలుగుబంట్లు ఆ స్థలం నుండి దౌడు తీసాయి.

ఆహ్వానం

తెలంగాణ రచయితల సంఘం - జంట నగరాలు
వార్షిక సాహిత్య సభలు
24-03-2024, ఆదివారం
బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, హైదరాబాద్

ప్రారంభ సభ - ఉ.10 గంటలకు
సభాధ్యక్షులు : కందుకూరి శ్రీరాములు
అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం, జంట నగరాలు

సభా ప్రారంభకులు: కె.శ్రీనివాస్ సంపాదకులు, ఆంధ్రజ్యోతి
ముఖ్య అతిథి: కె.శివారెడ్డి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

విశిష్ట అతిథులు: డా. నందిని సిధారెడ్డి తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు
దేశపతి శ్రీనివాస్ ఎం.ఎల్.సి. తెలంగాణ రాష్ట్రం

ఆత్మీయ అతిథులు: డా. నాళేశ్వరం శంకరం రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం
విరాహత్ అలీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘం

పుస్తకావిష్కరణ
కందుకూరి శ్రీరాములు కవిత్వం - పలకల నుంచి పలుకుల వైపు
పుస్తకాన్ని కె.శివారెడ్డి ఆవిష్కరిస్తారు.
కార్యదర్శి నివేదిక: డా.బెల్లంకొండ సంపత్ కుమార్

సందేశాలు : డా.తూర్పు మల్లారెడ్డి, కోశాధికారి, తెరసం, జంటనగరాలు
డా. రూప్ కుమార్ డబ్బీకార్ కవి, రచయిత
కొత్త అనిల్ కుమార్ తెరసం, కరీంనగర్
పొట్లపల్లి శ్రీనివాస రావు తెరసం, వరంగల్
బిల్లా మహేందర్ తెరసం, హనుమకొండ
పానుగంటి రామ్మూర్తి తెరసం, జనగాం
ముత్తి గారి కవిత తెరసం, మెదక్
డా. పొన్నాల బాలయ్య తెరసం, సిద్దిపేట
ఘనపురం దేవేందర్ తెరసం, నిజామాబాద్

ఆహ్వానం: కొండపల్లి నీహారిణి కృతజ్ఞతలు: నరేశ్ చారి
భోజన విరామం - మధ్యాహ్నం 1 గం. - 2 గం.

రెండవ సభ - మ.2 గంటలకు
సాహిత్యం - సమకాలీనత
సభాధ్యక్షత: డా.వి. శంకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రచయితల సంఘం

అంశం: కవిత్వం
వక్త: దర్భశయనం శ్రీనివాసాచార్య ప్రముఖ కవి

అంశం: కథ, నవల
వక్త: డా. ఎస్.రజని
తెలుగు శాఖ అధ్యక్షులు, డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

అంశం: విమర్శ, పరిశోధన
వక్త: డా. లక్ష్మణ చక్రవర్తి
అసోసియేట్ ప్రొఫెసర్, తెలంగాణ విశ్వవిద్యాలయం
ఆహ్వానం: కందాళై రాఘవాచార్య కృతజ్ఞతలు: నల్లగొండ రమేశ్
మూడో సభ – సా.4 గంటలకు
కవి సమ్మేళనం
సభాధ్యక్షులు : డా. గంద్ర లక్ష్మణరావు
పాల్గొను కవులు
కందాళై రాఘవాచార్య, డా. తిరునగరి శ్రీనివాస్,
శ్రీనారా, వేణుశ్రీ, రూప్ కుమార్ డబ్బీకార్,
కొండపల్లి నీహారిణి, దేవనపల్లి వీణావాణి
గజేందర్ రెడ్డి.ఏ, గజవెల్లి దశరథ రామయ్య
దాసరి మోహన్, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, నక్క హరికృష్ణ,
సరోజ వింజామర, ధూళిపాళ అరుణ
నల్లగొండ రమేష్, నరేశ్ చారి, అహోబిలం ప్రభాకర్
ముదిగొండ సంతోష్, కాసిం అలీ, కనకయ్య
జగ్గయ్య జి, బక్కా రెడ్డి .పి, జల్లిపల్లి బ్రహ్మం
వంశీధర్.కె, గుండెల్లి ఇస్తారి, సులోచన.జి
సాలగ్రామగిరి, దుగ్గి గాయత్రి, అఫ్రోజ్ రుక్సానా
బండారు పుష్పలత, భానుజ, కె.నరసింగం
రాధికా సూరి, పద్మశ్రీ, యరకల యాదయ్య, వి.వెంకటాచార్య
కందుకూరి శ్రీరాములు, బెల్లంకొండ సంపత్ కుమార్
ఆహ్వానం :గజేందర్ రెడ్డి.ఏ కృతజ్ఞతలు: గుండెల్లి ఇస్తారి సమన్వయం: వేణుశ్రీ
సాహిత్యాభిమానులందరికీ స్వాగతం
తెలంగాణ రచయితల సంఘం - జంట నగరాలు

# టిబి (క్షయ)ను జయిద్దాం - డాక్టర్ లిల్లీ మేరి

హైదరాబాద్ మార్చ్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); క్షయ వ్యాధి నివారణకు సరైన సమయంలో మందులు వాడటం ఒకటే మార్గం. ప్రపంచవ్యాప్తంగా క్షయను నిర్మూలించాలంటూ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. లక్షలాది తోడేయడమే కాదు,, అసంఖ్యాక కుటుంబాలు వెన్ను విరిచి, మనుగడను గుల్ల బార్చి ఎందరో బాల బాలికలని అనాథలుగా మారుస్తున్న క్షయ వ్యాధి పర్యవసానాల్ని ప్రభుత్వం ఒక్కటే నియంత్రించగల అవకాశం లేదు. ప్రజా వైద్య సేవారంగాన టిబి గుర్తింపు, చికిత్స కోసం సకల సదుపాయాలు ఉన్నాయంటున్నా ఎంతకీ ఆగని మానవ మహా విషాదం దేశవ్యాప్తంగా క్షయ వ్యతిరేక పోరు సత్వరమే, ఏకధాటిపైకి రావలసిన ఆవశ్యకత ఎంతో ఉంది. భారత్, చైనా, దక్షిణాఫ్రికా, నైజీరియా, జింబాబ్వే ఇథియోపియా సహా 30 దేశాలలో క్షయ వ్యాధి అధికంగా ఉంది.

టిబి (క్షయ) సమస్య – తీవ్రత

కేంద్ర గణాంకాల ప్రకారం భారత్ సహా 30 దేశాలలో వ్యాధి తీవ్రత అధికం గా ఉంది. ప్రపంచవ్యాప్త బాధితులలో 27 శాతం మంది భారతదేశము లోనే ఉన్నారు. వీరిలో అత్యధికులు నిరుపేదలే. దేశంలో ఏటా లక్షకు పైగా కొత్త కేసులు అధికారికంగా గుర్తింపునకు నోచుకోవటం లేదు.

టిబి (క్షయ) అంటే...?

టిబి (క్షయ) వ్యాధి మైకో బ్యాక్టీరియనీ ట్యూబర్ క్యూలోసిస్ అనే క్రిమి వలన వచ్చే అంటు వ్యాధి. క్షయ చాలా సులభముగా వ్యాపిస్తుంది. ఇది తీవ్రమైన అంటూ వ్యాధి. ఈ టిబి (క్షయ) క్రిములు ముఖ్యముగా ఊపిరితిత్తులకు సోకి శ్వాసకోస టిబి (క్షయ) వ్యాధిని (పల్మనరీ టిబి) కలిగిస్తాయి. ఇది శరీరంలోని ఇతర భాగాలకు కూడా సోకవచ్చు అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

ఎలా వ్యాపిస్తుంది?

టిబి (క్షయ) క్రిములు గాలి ద్వారా వ్యాపిస్తాయి. మైకో బ్యాక్టీరియనీ ట్యూబర్ క్యూలోసిస్ క్రిమి టిబి జబ్బు ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు అతని ఊపిరితిత్తులలో నుండి వచ్చే కఫము ద్వారా గాలిలోకి చేరి దగ్గరలో ఉన్న ఆరోగ్యవంతమైన మనిషి పీల్చితే గాలితో పాటు కలసి అతను ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించి జబ్బుకు పునాది వేస్తుంది. జబ్బు ఉన్న వ్యక్తి ఒక్కసారి దగ్గి కఫము ఊస్తే వేలాది క్రిములు వెలుపలకి వస్తాయి. టిబి జబ్బుతో బాధపడుతున్న వ్యక్తికి దగ్గుతో పాటు రోజు కఫం వస్తుంటే, ఎన్ని కోట్ల క్రిములు వెలుపలకు వస్తున్నాయో, అది ఎంతోమందికి హానికరం. ఒక రోగి కఫములో టిబి క్రిములు ఉంటే అతను సంవత్సరములో మరో 15 మందికి ఈ వ్యాధిని అంటించే అవకాశాలు ఉన్నాయి అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

వ్యాధి లక్షణాలు

మూడు వారాలకు మించి కఫముతో కూడిన దగ్గు, సాయంత్రం పూట జ్వరం రావడం, ఆకలి తగ్గటం, చాతిలో నొప్పి, బరువు తగ్గటం, కఫములో రక్తం పడటం వంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు వెంటనే అందుబాటులోని ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవి, క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలి. ఈ లక్షణాలు కలిగి ఉన్న వారు ఇతరులకు దగ్గర ఉండి దగ్గకూడదు. దగ్గును ఇతరులకు శోకకుండా జాగ్రత్త పడాలి. మాస్కులను వాడాలని, డాక్టర్ ను సంప్రదించాలని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి కోరారు.

టిబి (క్షయ)ని అరికట్టవచ్చు

సకాలంలో వైద్యం తీసుకోవడంతో పాటు కోర్సులు సక్రమంగా పాటిస్తేనే టిబి (క్షయ)వ్యాధిని అరికట్టవచ్చు అని, అందుకు ఐదు ప్రధాన అంశాలను రోగులకు వివరిస్తున్నారు. (1) రెండు వారాలకు మించి దగ్గు ఉన్నచో వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలి. (2) టిబి (క్షయ) వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నుంచి 8 నెలలు క్రమం తప్పకుండా డాట్స్ మందులు వాడాలి. (3) ఆరోగ్య కార్యకర్తల పర్యవేక్షణ లో ఇచ్చే డాట్స్ మందులు మాత్రమే వాడాలి. (4) తేమడ పరీక్షలు సరైన సమయంలో చేయించుకోవాలి. (5) టిబి (క్షయ) నిర్ధారణ పరీక్షలు, చికిత్స పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం వారు అందిస్తున్నారు అని లిల్లీ మేరి తెలిపారు.

టీనేజ్ యువతపై టిబి పంజా

టీనేజ్ యువత పై టిబి పంజా విసురుతుంది. రాష్ట్రంలో టిబి రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న హెచ్ఐవి బాధితులు, చిన్నారుల్లోనే కాదు. టీనేజ్ అమ్మాయిలలోనూ ఇది వెలుగు చూస్తుంది. జన సమూహం ఎక్కువగా ఉన్న హాస్టల్లో ఉండడం, సరైన వ్యాయామం లేకపోవడం, పోటీ పరీక్షల పేరుతో పెరుగుతున్న ఒత్తిడికి తోడు ఆశించిన స్థాయిలో పౌష్టికాహారం అందకపోవడంతో రోక నిరోధక శక్తి తగ్గుతుంది. మరి కొంతమంది ఉదయం పూట ఏమీ తినకుండానే ఖాళీ కడుపుతో కాలేజీకి బయలుదేరి, మధ్యాహ్నం క్యాంటీన్లో రెడీమేడ్ ఫుడ్ తో కడుపు నింపుకోవడం వెరసి పౌష్టికాహార లోపం ఏర్పడుతుంది. దీంతో చాలామంది టిబి బారిన పడుతున్నారు అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

ఇక డైలీ గోలి...

వారానికి మూడు రోజులు కోర్సు విధానంలో టిబి వ్యాధిగ్రస్తులు గోలీలు వేసుకోవడం మరిచిపోతే ఇబ్బందులు ఎదురయ్యేవి. వ్యాధిగ్రస్తులు మాత్రలు వేసుకోవటం ఏరోజు మరిచిపోయిన కోర్సు మొత్తం మళ్ళీ ప్రారంభించాల్సి ఉండేది. దీంతో వ్యాధిగ్రస్తుల సంఖ్య తగ్గకపోగా, ఏటేటా కొత్త వారిని గుర్తిస్తుండేవారు. ఈ మేరకు లోపాలను సవరించేందుకు కొత్త విధానములో రోజు మాత్రలు వేసుకోవడంతో ఎవరూ మర్చిపోరని, తద్వారా వ్యాధిగ్రస్తుల సంఖ్య తగ్గుముఖం పడుతుందని ప్రభుత్వం భావించింది. ఈ కొత్త విధానములో వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకునే అవకాశం ఉంది. నిత్యము గోలీలు వేసుకుంటే టిబి సూక్ష్మజీవులు త్వరగా నాశనమై వ్యాధి క్రమంగా తగ్గుతుందని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

చిన్నపిల్లలకు ప్రత్యేకం

టిబి బారిన పడిన చిన్నారులకు ప్రస్తుత విధానంలో మార్పులు చేశారు. గతంలో గోలీలు మింగేందుకు చిన్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదుల మేరకు సులువుగా నీటిలో కరిగిపోయే మందులను సిద్ధం చేశారు. దీంతో చిన్న పిల్లలకు గోలీలను నీటిలో కలిపి పిల్లలకు తాగిస్తే సరిపోతుంది అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు 500 రూపాయలు

క్షయ వ్యాధితో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు, మందులతో పాటు ప్రభుత్వం 500 రూపాయలు అందజేస్తుంది. బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడటంతో పాటు పౌష్టికాహారము తీసుకోవాల్సి ఉంటుంది. అందుకు బాధితులపై ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్న వ్యాధిగ్రస్తులకు పాలు, పండ్లు, గుడ్లు వంటి అదనపు పౌష్టికాహారము తీసుకోవడానికి ఈ సహాయాన్ని అందిస్తున్నది అని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

అందుబాటులో డాట్స్

టిబి వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం చేస్తే ఒకరి నుంచి మరొకరికి సోకే అవకాశం ఉందని, టిబి వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఆయా గ్రామాలలో డాట్స్ మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రతినెల 5వ తేదీన టిబి రోగులకు సంబంధించి వివరాలు, వారి ఆరోగ్య పరిస్థితిలపై ప్రభుత్వం సమాచారాన్ని తీసుకొని మరింత వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

# తండ్రిని చంపి.. మృతదేహాన్ని ఇంట్లో పాతిపెట్టిన కొడుకు

జైపూర్, మార్చి 23: తండ్రితో గొడవ నేపథ్యంలో ఆగ్రహించిన కొడుకు కత్తితో పొడిచి అతడ్ని హత్య చేశాడు. ఆ తర్వాత తండ్రి మృతదేహాన్ని ఇంట్లో పాతిపెట్టాడు. తండ్రి కనిపించకపోవడంపై మిగతా సోదరులు అతడ్ని ప్రశ్నించాడు. తొలుత తనకు తెలియదన్న ఆ వ్యక్తి చివరకు తండ్రిని చంపినట్లు ఒప్పుకున్నాడు. దీంతో పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 60 ఏళ్ల రాజేంగ్ బరాండాకు నలుగురు కుమారులు. పెద్ద కొడుకు ప్రకాష్ తన తల్లితో కలిసి అహ్మదాబాద్‌లో నివసిస్తున్నాడు. ఇద్దరు కుమారులైన దినేష్, పప్పు బల్వారా గ్రామంలో ఉంటున్నారు. చిన్న కుమారుడు చున్నీలాల్ వేరుగా ఉంటున్న ఇంట్లో తండ్రి కూడా నివసిస్తున్నాడు.

కాగా, ఈ నెల 20న చిన్న కుమారుడు చున్నీ లాల్ తన తండ్రి రాజేంగ్‌తో గొడవ పడ్డాడు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన అతడు పదునైన ఆయుధంతో తండ్రిని హత్య చేశాడు. ఆ తర్వాత ఇంటి ప్రాంగణం లో మృతదేహాన్ని పాతిపెట్టాడు. అయితే తండ్రి రాజేంగ్ రెండు రోజులుగా కనిపించకపోవడంతో కుమారులు దినేష్, పప్పు ఆందోళన చెందారు. అహ్మదాబాద్‌లో ఉంటున్న అన్న ప్రకాష్‌కు ఈ విషయం చెప్పారు.

మరోవైపు ప్రకాష్ హుటాహుటిన సొంత గ్రామానికి వచ్చాడు. తమ్ముడు చున్నీ లాల్‌ను తండ్రి గురించి ఆరా తీశాడు. అయితే తండ్రి ఎక్కడికి వెళ్లాడో తనకు తెలియదంటూ చున్నీ లాల్ తొలుత బుకాయించాడు. సోదరులు గట్టిగా నిలదీయడంతో తండ్రిని చంపినట్లు చివరకు ఒప్పుకున్నాడు. దీంతో సోదరులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఇంటి ప్రాంగణంలో పాతిన మృతదేహాన్ని వెలికితీశారు. చున్నీ లాల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులకు సాగు నీరందించాలి

**–ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, అద్లూరి లక్ష్మణ్**

**– సీఎం రేవంత్ రెడ్డికి వినతి**

రాజన్న సిరిసిల్ల, మార్చి 23:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ, ధర్మపురి నియోజకవర్గాలకు సాగు నీరందించాలని ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ లు సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కు ఫోన్ చేశారు. అనంతరం మంత్రి ఉత్తమ్ ను ఆది శ్రీనివాస్,అడ్లూరి లక్ష్మణ్ లు కలిసి స్థానిక పరిస్థితులను వివరించారు. రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు వెంటనే సాగునీరు అందించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టం వాటిల్లిన రైతన్నలకు ప్రభుత్వం తరఫున చేయూతనందించాలని సూచించారు. వెంటనే స్పందించి ఎల్లంపల్లి ప్రాజెక్టు జలాలు వేములవాడ, ధర్మపురి రెండు నియోజకవర్గాలకు తక్షణమే అందేలా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్(సీ.ఈ)ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.



సమస్య ఉందని తెలపగానే సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు నియోజకవర్గ రైతుల పక్షాన వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పెద్ద నోట్లు రద్దు కావాలనేది నా ఆలోచన

**–డిజిటల్ రూపే విధానం వైపు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి**

**–దేశంలో నోట్ల రద్దుపై టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు మరోసారి సంచలన వ్యాఖ్యలు**

అమరావతి మార్చ్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):: దేశంలో నోట్ల రద్దుపై టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. పెద్ద నోట్లు రద్దు కావాలనేది నా ఆలోచనని, రూ. 200, రూ.500 నోట్లను రద్దు చేసే పరిస్థితి రావాలని అన్నారు. డిజిటల్ రూపే విధానం వైపు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. విజయవాడలో టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల తో నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ఎన్డీయే 400కు పైగా లోక్‌సభ స్థానాల్లో విజయం సాధిస్తుందని, రాష్ట్రంలో 160 సీట్లు కూటమికి వస్తాయని అన్నారు. కడప ఎంపీ సీటును మనమే గెలవబోతున్నామని ధీమాను వ్యక్తం చేశారు. బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి రాజీనామా చేశారని కొంతమంది ఫేక్ లెటర్ పెట్టారని, బీజేపీతో తాత్కాలిక పొత్తు అని నా పేరుతో ఫేక్ లెటర్లు పెట్టారని, పవన్‌కల్యాణ్ పై కూడా తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తులు పెట్టుకున్నామని మరోసారి స్పష్టం చేశారు. పొత్తులో భాగంగా సీట్లు రాని టీడీపీ అభ్యర్థులకు అండగా ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు.

# ఎన్నికల వ్యయ పరిమితి హద్దు దాటితే వేటు పడాలి: పి.కె. డాష్




అమరావతి, మార్చి 23:ఎన్నికల కమిషన్ నిర్దేశించిన వ్యయ పరిమితికి మించి అభ్యర్థులు ఎన్నికల వ్యయం చేస్తే వారిపై వేటు పడేటట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ సత్వర చర్యలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల వ్యయాల పూర్వ డైరెక్టర్ జనరల్ పి.కె.డాష్ పేర్కొన్నారు. విజయవాడలోని బాలోత్సవ్ భవన్ లో శనివారం స్వేచ్ఛాయుత ఎన్నికలు అవినీతికి అడ్డుకట్ట పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై పి.కె డాష్ ప్రసంగించారు.

గతంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికలలో గెలిచిన మధుకుడ,(జార్ఖండ్), అశోక్ చౌహాన్(మహారాష్ట్ర), నరోత్తం మిశ్రా (మధ్యప్రదేశ్), ఊర్మిళ జాదెబ్ లను కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన వ్యయ పరిమితి కన్నా అధికంగా ఖర్చు చేసినట్లు రుజువు కావడంతో వారి సభ్యత్వాలను రద్దుచేసినట్లు గుర్తు చేశారు. నేడు ఎన్నికల కమిషన్ పేర్కొన్న వ్యయానికి కన్నా 100 రెట్లు ఖర్చు పెడుతున్నా ఏ ఒక్కరిని తొలగించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పౌర సంస్థలు ముందుకు వచ్చి అభ్యర్థుల వ్యయాల పై కన్ను వేసి రుజువులతో ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకురావాలన్నారు.

రాజకీయ పార్టీల వ్యయాల పై ఎలాంటి సీలింగ్ లేకపోవడంతో ఎలక్షన్ బాండ్ల రూపంలో వేలాది కోట్ల రూపాయలు పొంది ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యానీగా మారుస్తున్నారన్నారు. సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ కార్యదర్శి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్లో నేడు కొనసాగుతున్న దాదాపు 3 లక్షల మంది వాలంటీర్లు అధికార పార్టీకి లబ్ధి చేకూర్చే విధంగా వ్యవహరిస్తు నారని ఇలాంటి వారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు వాలంటీర్లకు పెన్షన్, రేషన్ బియ్యం లాంటి పథకాలకు దూరంగా ఉంచాలని కోరారు.

ప్రధానమంత్రి పాల్గొన్న సభలో పోలీస్ వైఫల్యం కనిపించిందని ఆ అనంతరం జరిగిన రాజకీయ ప్రత్యర్థుల హత్యలను పోలీస్ యంత్రాంగం నివారించలేక పోయిందని దీనిపై కేంద్ర ఎన్నికల కమిషన్ పరిశీలించాలని కోరారు. మండల స్థాయి, జిల్లా స్థాయి ఎన్నికల అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని సక్రమంగా అమలు చేయాలన్నారు.

సి విజిల్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేస్తే 100 నిమిషాలు లోపే చర్యలు ఉంటాయని తెలిపారు. సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ వాలంటీర్లు మరియు బూత్ లెవెల్ ఆఫీసర్ల అక్రమాల ఫలితంగా ఓటర్ల జాబితా లోప భూయిష్టంగా మారిందన్నారు.

అర్హత కలిగి ఓటు పొందని వారు ఏప్రిల్ 15 వరకు ఓటర్లుగా నమోదు అయ్యే అవకాశం ఉందని దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. అసెంబ్లీ అభ్యర్థి ఎన్నికల పరిమితి వ్యయం 40 లక్షలకు మించకూడదని ఎన్నికల కమిషన్ పేర్కొంటే దాదాపు 40 కోట్ల ఖర్చు పెడుతున్నారని లోక్ సభ ఎన్నికల అభ్యర్థి ఎన్నికల వ్యయ పరిమితి 90 లక్షల ఉంటే 100 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారని తెలిపారు.

మాజీ పార్లమెంట్ సభ్యులు వడ్డే శోభనాధీశ్వరరావు ప్రసంగిస్తూ టీఎన్ శేషన్ ఎన్నికల చీఫ్ కమిషనర్ గా ఉన్నప్పుడు ఎన్నికల ప్రవర్తన నియమావళి సక్రమంగా అమలయిందని గుర్తు చేశారు. నాడు 63 కోట్ల రూపాయల బోఫోర్స్ కుంభకోణం జరిగితే నేడు వేలాది కోట్ల రూపాయల కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ నగర మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్, ఆదాయపు పన్ను పూర్వ కమిషనర్ పి.రఘు, పౌర సంస్థల నేతలు గోళ్ళ నారాయణరావు, సి.భాస్కర్ రావు, కొలనుకొండ శివాజీ, రావి శారద, పి మల్లికార్జున్ రావు, పద్మ శేఖర్, సీనియర్ జర్నలిస్ట్ దానీ, కేఎల్ విశ్వవిద్యాలయాల లా విద్యార్థులు పాల్గొని ప్రసంగించారు.






# పెంచిన టెట్ ఫీజు తగ్గించండి -రేవంత్ కు బాల్క సుమన్ లేఖ

హైదరాబాద్, మార్చి 23: టెట్ ఫీజు పెంపు సరికాదని మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. ఈ మేరకు శనివారం సీఎం రేవంత్‌రెడ్డికి సుమన్ లేఖ రాశారు. టెట్ –2024 పరీక్ష ఫీజులను విద్యాశాఖ భారీగా పెంచిందని.. గత ప్రభుత్వంలో ఒక పేపర్ రాస్తే రూ.200ల ఫీజు, రెండోసారి రాసిన వారికి రూ.300 ఫీజు మాత్రమే వసూలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే, త్వరలో జరగబోయే టెట్ పరీక్ష ఫీజు పేపర్‌కు రూ.1,000.. రెండు పేపర్లకు రూ.2వేలకు పెంచడం సరికాదన్నారు.

పెంచిన ఫీజులతో నిరుపేద, మధ్యతరగతి అభ్యర్థులపై చాలా భారం పడుతుందన్నారు. కేవలం 11 జిల్లా కేంద్రాల్లోనే టెట్ పరీక్ష ఉంటుందని ప్రకటించారు. దాంతో మిగతా జిల్లాల అభ్యర్థులు ఇబ్బంది పడతారన్నారు. దూరభారంతో పాటు ఆర్థికంగా భారపడుతుందన్నారు. మొత్తం 33జిల్లా కేంద్రాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగలరని డిమాండ్ చేశారు. 7లక్షల మంది నిరుద్యోగుల సమస్యను అర్థం చేసుకొని పెంచిన ఫీజులను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆప్ కార్యాలయానికి తాళం వేసి మూసేసిన పోలీసులు

న్యూ డిల్లీ మార్చ్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్;దేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను ఇడి అరెస్టు చేసిన క్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఢిల్లీలోని పలు ప్రాంతాలతోపాటు ఆప్ ప్రధాన కార్యాలయం సమీపంలోనూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. అయితే, ఆప్ కార్యాలయం సమీపంలోనే బిజెపి ఆఫీస్ కూడా ఉంది. ఆ పరిసర ప్రాంతాల్లోనూ ఆప్ కార్యకర్తలు నిరసనలు తెలుపుతున్న ఈక్రమంలో అప్రమత్తమైన పోలీసులు.. పార్టీల కార్యాలయాల దగ్గర భారీగా పోలీసులు మోహరించి ఆందోళనలను అడ్డుకున్నారు.ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం ఆప్ కార్యాలయానికి తాళం వేసి మూసేశారు. కార్యాలయం వైపు ఎవరినీ వెళ్లనీయకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. దీనిపై ఆప్ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# వాహనాల తనిఖీల్లో 50 లక్షలు పట్టివేత



మెదక్, మార్చి 23:(నేటినిజం ప్రతినిధి):గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన పట్టణ ఇన్స్పెక్టర్ బి. సైదా ఆధ్వర్యంలో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో 50లక్షలు పట్టుకున్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం పారదర్శకంగా ప్రశాంత వాతావరణ లో ఎన్నికల నిర్వహించడానికి విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు.

గజ్వేల్ పట్టణంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, అడిషనల్ సీఐ ముత్యం రాజు, సిబ్బంది మరియు కేంద్ర బలగాలు సిఐఎస్ఎఫ్ సిబ్బందితో కలసి అంబేద్కర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేయుచుండగా కారు నెంబర్ టీఎస్36సి–వా198 గలదానిలో యజమాని బచ్చు రత్నాకర్ గ్రామం రాయపోల్, తన యొక్క కారులో 50 లక్షల రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకొని వెళుచుండగా సీజ్ చేయడం జరిగిందన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు 50 వేలకు మించి ఎవరు కూడా డబ్బులు వాహనాలలో తీసుకొని వెళ్లవద్దని సూచించారు. ఎక్కువ తీసుకొని వెళ్ళినచో తప్పకుండా దానికి సంబంధించిన పత్రాలు వెంబడి ఉంచుకోవాలని సూచించారు. లేకుంటే డబ్బులను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ కమిటీకి ద్వారా ఐటీ డిపార్ట్మెంట్ కు దొరికిన డబ్బులు అప్పగించడం జరుగుతుందన్నారు. సదరు బాధితుడు అక్కడికి వెళ్లి అధికారులకు డబ్బులకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు చూపించి రిలీజ్ చేసుకోవచ్చని తెలిపారు.

# నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు తీరని అన్యాయం : ఆర్ కృష్ణయ్య



హైదరాబాద్, మార్చి 23: బీసీల డిమాండ్లు పరిష్కరించాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కోరారు. జాతీయ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బీసీ జోడో యాత్రలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు పది సీట్లు ఇవ్వాలని, బీసీ డిమాండ్లపై విధానపరమైన ప్రకటన చేసి తమ మేనిఫెస్టోల లో చేర్చాలని అన్నారు.

15 లక్షల ఉద్యోగాల భర్తీకి సానుకూలంగా ఉన్న పార్టీలకే మద్దతు ఇస్తామని, బీసీలకు టికెట్లు ఇచ్చిన పార్టీలకే ఎన్నికల్లో అండగా నిలుస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు తీరని అన్యాయం చేసిందని, సంపన్న వర్గాలకు పెద్ద పీటవేసిందని మండిపడ్డారు. ఫీజు బకాయిలు, ఉపకార వేతనాల చెల్లింపులో రాష్ట్ర సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పేద, బలహీన వర్గాల విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్రలు కేంద్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించడానికి మనసు రావడం లేదని, ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తూ తీరని ద్రోహం చేస్తుందని విమర్శించారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని, 50 శాతం ఎంపీ స్థానాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, నందగోపాల్, రాజ్‌కుమార్, అంజి, ప్రవీణ్‌ముదిరాజ్, ఉదయ్, రోహిత్, నాగరాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో హోలీ వేడుకలు

## -విద్యార్థులకు థంబ్ పెయింటింగ్

రాజన్న సిరిసిల్ల, మార్చి 23:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ



పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో హోలీ పండుగను పురస్కరించుకొని విద్యార్థులకు థంబ్ పెయింటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణను ప్రోత్సహించడానికి, డ్రై హోలీ ఏర్పాటు చేశారు. థంబ్ పెయింటింగ్ లో పాల్గొన్న విద్యార్థులను కరస్పాండెంట్ సన్నిది వెంకట కృష్ణ అభినందించారు. అనంతరం హోలీ పండుగ శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎస్సెస్సీ పరీక్షలు



రాజన్న సిరిసిల్ల, మార్చి 23: రాజన్న సిరిసిల్ల జిల్లాలో శనివారం ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు జిల్లా నందు (35) పరీక్షా కేంద్రాలలో (6475) మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను (6470) మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. కేవలం (05) ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు పేర్కొన్నారు. (06) ప్రైవేట్ విద్యార్థులకు గాను (04) నలుగురు హాజరైనట్లు తెలిపారు.

# ఉత్తంకుమార్ రెడ్డితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమావేశం



రాజన్న సిరిసిల్ల, మార్చి 23:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర నీటిపారుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో తెలంగాణ రాష్ట్ర విప్, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శనివారం హైదరాబాదులో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గంలోని రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు వెంటనే సాగునీరు అందించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టం వాటిల్లిన రైతన్నలకు ప్రభుత్వం తరపున చేయూతనందించాలని సూచించారు. ఆయన వెంట ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో చల్మెడ



రాజన్న సిరిసిల్ల, మార్చి 23:(నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం బండపల్లి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవ జరగగా ఈ వేడుకకు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు, జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య గారు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ప్యాక్స్ చైర్మన్ కిషన్ రావు, ఎంపిటిసి రమేష్ రావు, మాజీ సర్పంచ్ కరుణాకర్, బండపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారాలు అవసరం

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మలాదేవి

రాజన్న సిరిసిల్ల, మార్చి 23:(నేటినిజం ప్రతినిధి): సంపూర్ణ



ఆరోగ్యానికి పోషకాహారాలు ఎంతో అవసరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మలా దేవి అన్నారు, వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఈ కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందన్నారు, గర్భిణిలు, బాలింతలు చిరుదన్యాలు తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు, అంగన్వాడి కేంద్రాల్లో వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి తల్లులకు అవగాహన కల్పించారు, తల్లులు ఇంటివద్ద పెరటి తోటలు పెంచుకొని పౌష్టికారమైన ఆహారం తీసుకోవాలన్నారు, మంచి శక్తివంతమైన ఆహారం తిని ఆరోగ్యంగా ఉండాలన్నారు,పిల్లలు, తల్లులతో ఫోషణ ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమలో అంగవాడి ఉపాధ్యాయు వాణిశ్రీ, అమృత, జూలి, భారతి, హెల్త్ డిపార్ట్మెంట్ జి సుజాత, పి. విజయ, ప్రవళిక, కిశోర బాలికలు, తల్లులు మహిళలు పాల్గొన్నారు.

# అమరవీరులకు ఘన నివాళులర్పించిన కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్..



కరీంనగర్, మార్చి 23: (నేటినిజం ప్రతినిధి) సర్దార్ భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖదేవ్ 93వ వర్ధంతి, షాహిద్ దివాస్,అమరవీరుల దినోత్సవ సందర్భంగా తెలంగాణ నేషనల్ యూత్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లిలో జరిగిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఒకటో డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడారు. భగత్ సింగ్ లాంటి స్ఫూర్తిని నేటి యువత కూడా అలవాటు చేసుకోవాలని, సమాజ హితం కోరుతూ ఆరోజు బానిస సంకెళ్లు తెంచటం కోసం భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ వారి పోరాట లక్ష్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇంకిలాబ్ జిందాబాద్ అనేటువంటి నినాదాలు స్ఫూర్తి నింపుతాయన్నారు.నేటి యువత పట్టుదలతో కూడుకున్న లక్ష్యాలు సాధించి సమాజానికి ఉపయోగపడాలని, దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగదనుల స్ఫూర్తిని కొనసాగిస్తూ సమాజ అభ్యుదయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై పి రాష్ట్ర అధ్యక్షులు కే యాదవరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 65 సార్లు రక్తదానం చేసిన కె. యాదవ రాజు ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడప భాస్కర్, కె రామన్న, శేఖర్, అరవింద్, అమరేందర్, శ్రావణ్, సాయి కిరణ్, హరిహరన్, కర్ణాకర్ పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



రాజన్న సిరిసిల్ల, మార్చి 23:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి పక్కన అమరవీరుల స్తూపం వద్ద భగత్ సింగ్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, కోరే శ్రీనివాస్, కోరే క్రాంతి, పెంట మల్లయ్య, కుమ్మరి చిన్న కొమురయ్య, డప్పు శీను, గజుల రమేష్, పెంట శ్రీనివాస్, సిపిఐ ఏఐటిసి నాయకులు పాల్గొన్నారు.

# జేసీబీ ఇండియా బల్లాబ్‌గఢ్‌లో సంబరాలు



హైదరాబాద్, మార్చి 23:ఎర్త్‌మూవింగ్, కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్స్‌లో భారతదేశపు ప్రముఖ తయారీదారుడు జేసీబీ ఇండియా ఐదు లక్షలవ మెషిన్ విడుదల వేడుకలను బల్లాబ్‌గఢ్‌లోని కంపెనీ ఇండియా హెడ్ క్వార్టర్స్‌లో జేసీబీ గ్రూప్ చైర్మన్ లార్డ్ బామ్‌ఫోర్డ్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేసీబీ 1979 నుంచి భారతదేశంలో ఉందన్నారు. ఈ ఉత్పత్తులు దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఉపయోగించబడతాయన్నారు. భారతదేశంలో ఆరు తయారీ సౌకర్యాలతో జేసీబీ 'మేడ్ ఇన్ ఇండియా' యంత్రాలను 130 దేశాలకు ఎగుమతి చేస్తుందన్నారు. ప్రపంచంలోని బలమైన ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం ఒకటన్నారు. గత దశాబ్దంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై గణనీయమైన దృష్టి పెట్టిందన్నారు. మా యంత్రాల ద్వారా ఈ వృద్ధిలో భాగమైనందుకు గర్విస్తున్నామన్నారు. 1979 నుంచి భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తున్నామని చెప్పారు. మా మొదటి ఫ్యాక్టరీని బల్లాబ్‌ఘర్‌లో స్థాపించామన్నారు. భారతదేశం ఇప్పుడు మా గ్లోబల్ వ్యాపారంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. ఇది మా అతిపెద్ద మార్కెట్లలో ఒకటన్నారు. సంప్రదాయిక యంత్రాలతో పోలిస్తే మెటీరియల్‌ని సురక్షితంగా మరింత ఉత్పాదక పద్ధతిలో ఎత్తులో నిర్వహించడానికి ఇది ఒక విప్లవాత్మక కొత్త మార్గమన్నారు. ఈ సందర్భంగా జేసీబీ ఇండియా సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ శెట్టి మాట్లాడుతూ జేసీబీ నుంచి విడుదల చేయబడిన 500,000వ యంత్రం టెలిహ్యాండ్లర్ మాత్రమేనన్నారు. ఈ యంత్రం భారతదేశంలో ప్రవేశపెట్టినప్పటి నుంచి దాని ఉన్నతమైన డిజైన్, ఇంజినీరింగ్‌తో వర్క్ సైట్‌లను సురక్షితంగా, మరింత ఉత్పాదకంగా మార్చిందన్నారు. టెలిహ్యాండ్లర్స్‌లో జేసీబీ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందన్నారు. భారతదేశం అభివృద్ధి చెందుతున్నప్పుడు, మెటీరియల్ హ్యాండ్లింగ్ విభాగంలో ఈ యంత్రానికి అవకాశాలు కనిపిస్తున్నాయని చెప్పారు. అదనంగా బ్యాక్‌హో లోడర్‌లు, ఎక్స్‌కవేటర్లు వంటి మా అద్భుతమైన యంత్రాలు మౌలిక సదుపాయాల రంగంలో ఉపయోగించడం కొనసాగుతుందని తెలిపారు. భారతదేశంలో తొమ్మిది విభాగాలలో 60కి పైగా విభిన్న ఉత్పత్తులను తయారు చేస్తుందన్నారు. నిర్మాణ సామగ్రి విభాగంలో లింగ వైవిధ్యం కోసం కంపెనీ ఒక బెంచ్‌మార్క్‌ను కూడా సృష్టించిందన్నారు. జైపూర్ ఫ్యాక్టరీలో షాప్ ఫ్లోర్‌లో 34 శాతం మంది మహిళలు ఉన్నారన్నారు. 2022లో ప్రారంభించబడిన వడోదర ఫెసిలిటీ షాప్ ఫ్లోర్‌లో దాదాపు 52 శాతం మంది మహిళలు ఉన్నారన్నారు. ఇది దేశీయ, గ్లోబల్ ప్రాజెక్ట్‌లలో పనిచేసే 700 మంది ఇంజనీర్‌లతో పూణేలో డిజైన్ సెంటర్‌ను కలిగి ఉందన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, మార్చి 23:(నేటినిజం ప్రతినిధి): సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారని, సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు పెరుగుతున్న టెక్నాలజీని ఆసరా చేసుకుని అమాయక ప్రజలను అధిక వడ్డీ ఆశా చూపి పెట్టిన పెట్టుబడి కంటే అధిక డబ్బులు వస్తాయని మోసం చేస్తున్నారని, జిల్లా ప్రజలు ఇలాంటి అన్ లైన్ యాప్ లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లా ప్రజలు ఎవరైనా సైబర్ మోసాలకు గురి అయితే వెంటెనే హెల్ప్ లైన్ నంబర్ 1930 ,డయల్ 100 కి కాల్ చేసి తెలియజేయగలరని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఈ వారం రోజుల వ్యవధిలో జరిగిన కొన్ని సైబర్ నేరాలను ఎస్పీ వెల్లడించారు. సిరిసిల్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బాధితుడికి గుర్తు తెలియని నెంబర్ నుండి కాల్ వచ్చింది క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతాం అని చెప్పగా బాధితుడు ఓటిపి షేర్ చేసుకోవడం జరిగింది దాంతో బాధితుడు 1,70,000 రూపాయలు నష్టపోయా రన్నారు. ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో పార్ట్ టైం జాబ్ కొరకు సెర్చ్ చేయగా ఒక వాట్సాప్ నెంబర్ నుంచి మెసేజ్ వచ్చింది తర్వాత వారిని టెలి గ్రామ్ లో యాడ్ చేసి మింత్రా యాప్ లో ప్రొడక్ట్స్ లింక్స్ పంపి కార్డ్ చేయడం ద్వారా స్క్రీన్ షాట్ షేర్ చేస్తే మనీ వస్తాయని చెప్పగా చేశారు.తర్వాత టాస్క్ పేరుతో ఇన్వెస్ట్మెంట్ చేయమనగా 41,000 రూపాయలు ఇన్వెస్ట్ చేస్తారు తర్వాత ఈ డబ్బులు తీసుకోవడానికి ఇంకా ఇన్వెస్ట్ చేయమనగా అది ఫ్రాడ్ అని తెలుసుకున్నారు. సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోషల్ మీడియాలో నటరాజ్ పెన్సిల్ ప్యాకింగ్ పార్ట్ టైం జాబ్ పేరుతో యాడ్ చూసి బాధితులు వాళ్లకి కాంటాక్ట్ కావడం జరిగిందని, పెన్సిల్ ప్యాకింగ్ చేసి ఇస్తే మీకు డబ్బులు ఇస్తామని చెప్పగా వాళ్ళను నమ్మి ఐడి కార్డ్ మెటీరియల్ ఖర్చుల కోసం అని అమౌంట్ సెండ్ చేయమంటారు తర్వాత అవి మీకే రిటర్న్ వస్తాయి అని చెప్పగా నమ్మి బాధితులు 15000 రూపాయలు నష్టపోయారన్నారు. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేపిస్తాము, వారం రోజులలో వ్యవధిలో రెట్టింపు అవుతాయని ట్రేడింగ్ యాప్ లో ఇన్వెస్ట్మెంట్ అని చెప్పగా 2,77,000 రూపాయలను అందులో ఇన్వెస్ట్ చేసి మోసపోయారన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా క్రింది జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఓటిపి మోసాలు,ఈ మెయిల్స్ ద్వారా వచ్చే ఉద్యోగ ప్రకటన పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సంస్థల నకిలీ ఈమెయిల్ ఐడి లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆన్లైన్ షాపింగ్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలని, రుణ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. డెబిట్/ క్రెడిట్ కార్డ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, లాటరీ మెయిల్స్/ మెసేజ్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మొబైల్స్ ఫోన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, తప్పు చేయిస్తారని, అకౌంట్ లోని డబ్బులు దోచేస్తారని తెలిపారు. పెట్టుబడులు పెడతామంటూ ఫేస్బుక్ ద్వారా ఆకర్షిస్తారని, ప్రేమ చిత్రాలను సోషల్ మీడియాలో పెడతామంటూ బ్లాక్మెయిల్ చేస్తారన్నా రు. అనధికార లింకులను నొక్కితే మీ ఫోన్ హ్యాకర్ కంట్రోల్ కు వెళుతుండన్నారు. ఈ ఫైలింగ్, ఇన్కమ్ టాక్స్ రిఫండ్ పేరిట మోసాలు చేస్తారని, విదేశాల నుంచి మాట్లాడు తున్నట్లు సృష్టించి వాట్సప్ వేదికగా సైబర్ మోసాలు చేస్తారన్నా రు. లక్కీ డ్రాలో ఎంపికైనట్లు ఎర వేసి మోసాలకు పాల్పడుతారని అన్నారు.

# సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పద్మారావు గౌడ్

హైదరాబాద్ మార్చ్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నేత పద్మారావు గౌడ్‌ను బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావును ఎంపిక చేశారు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఆయన పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయం మేరకు సికింద్రాబాద్ అభ్యర్థిగా పద్మారావు పేరును ఖరారు చేశారు. ఇప్పటి వరకు 14 స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. భువనగిరి, నల్గొండ, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాలకు ఇంకా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉన్నది.నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నారు.


ఆహ్వానం

కవిసంధ్య

కవిసంధ్య సాహితీ సాంస్కృతిక సంస్థ యానాం.
భాషా సాంస్కృతిక శాఖ - హైదరాబాద్ సంయుక్త నిర్వహణలో...
ప్రపంచ కవితా దినోత్సవం - 2024

కవిసంధ్య, డా॥ భట్టిప్రోలు దుర్గాలక్ష్మీ ప్రసన్న
కవితల పోటీ బహుమతుల ప్రదానం

కవిత్వంపై ప్రసంగం

కవిసంధ్య పత్రిక, కవిత్వ గ్రంథావిష్కరణలు

కవిసమ్మేళనం

24 మార్చి, 2023, ఆదివారం, సా॥ 5:30 గం॥లకు
నంబూరి పరిపూర్ణ వేదిక
కాన్ఫరెన్స్ హాలు,
రవీంద్రభారతి, హైదరాబాద్.

దాట్ల దేవదానం రాజు
కన్వీనర్, కవితల పోటీ

శిఖామణి,
అధ్యక్షులు, కవి సంధ్య

ముఖ్యఅతిథి : శ్రీ కె.శివారెడ్డి, సరస్వతీ సమ్మాన్ అవార్డుగ్రహీత
సభాధ్యక్షులు : కళారత్న డా॥శిఖామణి, కవిసంధ్య సంపాదకులు
గౌరవ అతిథి : శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు, ప్రముఖ కవి, విమర్శకుడు
విశ్రాంత ఐ.ఏ.ఎస్ అధికారి
సభా ప్రారంభకులు : డా. మామిడి హరికృష్ణ,
డైరెక్టర్, భాషా సాంస్కృతిక శాఖ
ప్రత్యేక ప్రసంగం : శ్రీ కొప్పర్తి వెంకట రమణ మూర్తి
అంశం : కవిత్వం - పారదర్శకత
కవితల పోటీ నివేదిక : కళైమామణి దాట్ల దేవదానంరాజు
ప్రా.శ్రీ.తెలుగు విశ్వవిద్యాలయ కీర్తిపురస్కార గ్రహీత
న్యాయ నిర్ణేత స్పందన :
శ్రీ యార్లగడ్డ రాఘవేంద్రరావు, ప్రముఖ కవి, పాత్రికేయులు
కవిసంధ్య 47 ఆవిష్కర్త : శ్రీమతి శీలాసుభద్రాదేవి, ప్రముఖ కవి, రచయిత్రి
ఆత్మీయ అతిథులు :
శ్రీ సుధామ, ప్రముఖ కవి, విమర్శకులు
శ్రీ డానియేల్ నెజర్స్
ప్రముఖ ఫ్రెంచి భాషా పరిశోధకులు, అనువాదకులు
శ్రీ బి.ఎస్.ఆర్.ఆంజనేయశర్మ (బహుమతుల ప్రదాత)
శ్రీ మధునాపంతుల సత్యనారాయణ మూర్తి,
ఆంధ్రీ కుటీరం, పల్లిపాలెం.

కవిసమ్మేళనం..
నిర్వహణ : శ్రీ సి.ఎస్.రాంబాబు, ప్రముఖ కవి, రేడియో ప్రయోక్త
స్వాగతం: శ్రీ చల్లా రామఫణి, ప్రముఖ కవి

గ్రంథావిష్కరణలు :
అవధానుల మణిబాబు
నింగికి దూరంగా నేలకు దగ్గరగా
ఆవిష్కర్త : శ్రీ కొప్పర్తి
---
పాతూరి సీతారామరాజు,
ఖాళీ సీసాలో మనిషి
ఆవిష్కర్త : శ్రీ యార్లగడ్డ రాఘవేంద్రరావు

శ్రీనివాస్ వాసుదేవ్ :
జాతర
ఆవిష్కర్త : శ్రీ కె.శివారెడ్డి

నక్క
గాజా సంఘీభావ కవిత్వం
సంకలన కర్త : శ్రీ నేలపూరి రత్నాజీ
ఆవిష్కర్త : డా॥ మామిడి హరికృష్ణ

కవిసంధ్య, డా॥ భట్టిప్రోలు దుర్గా లక్ష్మీ ప్రసన్న
స్మారక వచన కవితల పోటీ బహుమతి గ్రహీతలు - 2024

ప్రథమ బహుమతి : రూ. 3000/-
యుద్ధలిపి - ఆవాల శారద, విజయవాడ,
ద్వితీయ బహుమతి : రూ. 2000/-
ఒంటరిరేవు - చొక్కర తాతారావు, విశాఖపట్నం,
తృతీయ బహుమతి : రూ.1000/-
దుఃఖ పొలం - నేలపూరి రత్నాజీ, చాగల్లు,
కన్సొలేషన్ బహుమతులు: ఒక్కొక్కటి రూ. 500/-
1. ఫొటో - దేశరాజు,హైదరాబాద్,
2. యుద్ధము- నేల, కుందుర్తి కవిత, సింగపూర్
3. ఇనప్పెట్టె - రాజేశ్వరరావు లేదాళ్ల, లక్కెట్టి పేట,
4. కాటికాపరి - లోగీశ లక్ష్మీనాయుడు, సింహాచలం,
5. చెమట పటిమ - కె. దాసుబాబు, శ్రీ కాకుళం,
6. ఋతు నిష్క్రమణ - దాసరి మోహన్, హైదరాబాద్,
7. కొన్ని కన్నీళ్లు మిగిలే వున్నాయి - పాతూరి సీతారామరాజు, కాకినాడ,


Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com